ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి స్పందన..



అల్వాల్ డివిజన్ కార్యాలయంలో మైనారిటీలకు పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 7: బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన వస్తుందని అల్వాల్, వెంకటాపురం డివిజన్ల కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి సబితాకిశోర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు.. స్థానికంగా పర్యటిస్తూ.. అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిశోర్, డివిజన్ అధ్యక్షుడు రహమత్‌ఖాన్ ముస్తఫా, అలీ, ఫిరోజ్‌ఖాన్, యశ్వాకాన్, తోసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

నేరేడ్‌మెట్, నవంబర్ 7 : ప్రజాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని గౌతంనగర్, నేరేడ్‌మెట్ కార్పొరేటర్లు మేకల సునీతారాము యాదవ్, మీన అన్నారు. మంగళవారం గౌతంనగర్ , నేరేడ్‌మెట్ డివిజన్‌లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్ధిదారులందరూ పార్టీకి అండగా ఉన్నారని అన్నారు.



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సునీత

# ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్‌ను గెలిపించండి

### మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి .. పలు డివిజన్లలో పాదయాత్ర.. గెలిపించాలని వేడుకోలు

మల్కాజిగిరి, నవంబర్ 7: ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, మౌలాలి, గౌతంనగర్ డివిజన్‌లలో ఆయన పాదయాత్రచేసి.. భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే.. మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వారికి స్వయం ఉపాధి, విదేశీ విద్య, దూప దీప నైవేద్య పథకం అమలుపరుస్తున్నామని అన్నారు. అర్హులైన వారికి బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటి కే సీఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధిబాటలో నడిపి స్తున్నారని అన్నారు. ప్రజలకు సేవచేయకుండా స్వార్థంతో కాలయాపన చేసిన ఎమ్మెల్యేను ఇంటికి పంపాలని అన్నా రు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపనులతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుపరుస్తుండ డంతో వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేర డం హర్షణీయమని, వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని అ న్నారు. ప్రజలను పట్టించుకోని పార్టీలకు ఓటు వేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ నాయకు లు సుమలతశర్మ, సుధాకర్ శర్మ, నాగేశ్వరసిద్ధాంతి, శ్రీకాంత్, శిశా, ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు జగదీ శ్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు బద్దం మహ్మద్ అమీనుద్దీన్, సంతోష్‌నాయుడు, గణేశ్, యాదగిరి, సాబీర్, నవాబ్, సాయి, సిద్ధిక్, ఫరీద్, నాగకుమారి, విజయకుమారి, వైశాలి పాల్గొన్నారు.



ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



సత్తిరెడ్డికాలనీలోని రామాలయంలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న దృశ్యం



మల్కాజిగిరిలో ఇంటింటికి ప్రచారం చేస్తూ షాపువద్ద కలిసిన వారికి కరచాలనం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, తదితరులు

## మల్కాజిగిరి నియోజక వర్గానికి రెండు నామినేషన్లు

మల్కాజిగిరి, నవంబర్ 7: మల్కాజిగిరి నియోజక వర్గానికి మంగళవారం రెండు నామినేషన్‌లు వచ్చినట్లు ఎన్నికల అధికారి రవికిరణ్ అన్నారు. మంగళవారం నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాతోడ్ దిలీప్ కుమార్, ఇండిపెండెంట్‌గా సందీప్ రెడ్డిలు నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ..నామినేషన్లు వేయడానికి వస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. శాంతి భద్రతలకు ఇబ్బందులు కలుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. నామినేషన్ వేస్తున్న వారి ప్రక్రియను సీసీ కెమెరా, వీడియో రికార్డు చేస్తున్నామని అన్నారు.



బొల్లారంలో మంగళవారం జరిగిన నాయీ బ్రాహ్మణులు, డ్వాక్రా సంఘాల ఆత్మీయ సమావేశంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి వచ్చిన పలువురు నాయకులకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కల్వకుంట్ల కన్నరావు, అనిల్‌కిశోర్, జోలి రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.- *మల్కాజిగిరి, నవంబర్ 7*



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో మంగళవారం ఇంటింటికి ప్రచారం చేస్తున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT MALKAJGIRI**

**IN**

**OS NO. 33 OF 2023**

**Between:-**

**BANK OF INDIA**

**Neredmet Branch, Secunderabad.**

**...PLAINTIFF**

**AND**

**1. M/s.Divya Jyothi Shopping Mall Proprietor: Mrs. Yadala Manjula, Flat No.1-29, Amaravathi Apartment, Sanjay Nagar, Malkajgiri, Hyderabad-500047**

**2. Mrs. Yadala Manjula W/o Mr. Yadala Peraiah, Aged about 45 years, Flat No.13, Sahitha Apartments, Geetha Nagar, Malkajgiri, Hyderabad-500047 ....DEFENDANTS**

Please take notice that the above suit is filed for recovery of money towards loan advanced. The summons sent to your address were returned unserved. You are hereby called upon to appear in the court either personally or through Advocate on 07-12-2023 at 10.30 a.m and file your objections if any. In default the matter will be decided ex-parte according to Law.

**By order of court**

**K. Indira-Advocate**

**Cell.No. 9492630859**

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నేరేడ్‌మెట్, నవంబర్ 7 : మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు (1) అతిథి అధ్యాపక పోస్టు భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సబ్జెక్టులో బోధన కోసం పీజీలో ఎస్సీ, ఎస్టీలకు 50శాతం మా ర్కులు, ఇతరులు 55 శాతం పైగా మార్కులు కలిగి ఉండాలి. పీహెచ్‌డీ , నెట్, సెట్, అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 8 న సాయంత్రం ఐదు గంటల్లోపు కళాశాలలోని కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్. వి. శ్రీనివాసును 9441649903 సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కలిసికట్టుగా కష్టపడదాం..

### కారును గెలిపించుకుందాం..కష్టాలను తొలగించుకుందాం

### మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 7 : కారును గెలిపించుకుందాం..కష్టాలను తొలగించుకుందామని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడ్‌మెట్, వినాయకనగర్, గౌతంనగర్‌లలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని అన్నారు. అంతేకా కుండా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్నపూర్ణగా మారిందని అన్నారు. 50ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరువు, కాటకాలు, కష్టాలు తప్ప ఏమీ ఒరగలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలకు మంచిరోజులు వచ్చాయని తెలిపారు. ఒకప్పుడు ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న మనం ఈ రోజు ఎగుమతి చేసేస్థాయికి ఎదిగామని చెప్పారు. కాంగ్రెస్ బీజేపీలు పూటకోమాట చెపుతూ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని, వారి మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




నేరేడ్‌మెట్‌లో మెకానిక్‌లతో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



వినాయకనగర్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేస్తున్న నాయకులు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు